క్లుప్తంగా

బాల్య మిత్రుల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న బాల్య మిత్రులు

మద్దిరాల : మండల పరిధిలోని చందుపట్లకు చెందిన ఆకుల శ్రీను ఇటీవల మృతి చెందారు. దీంతో అతడి బాల్య మిత్రులు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనతంరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. 1997 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.16వేలు, 1వ తరగతి నుంచి 5వ తరగతికి చెందిన బాల్య మిత్రులు రూ.8500 ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లారపు క్రిష్ణ, పులుసు శ్రీనివాస్, పగిండ్ల వెంకన్న, సాదం శ్రీనివాస్, హనుమంతు, విద్యాసాగర్, బీసు క్రిష్ణ, పాక సోమలింగం, వెన్నెల నాగరాజు, దండె శ్రీనివాస్, బెజ్జంకి లింగారెడ్డి పాల్గొన్నారు.

వయోవృద్ధులకు సన్మానం



వయోవృద్ధులను సన్మానిస్తున్న సభ్యులు

నాగారం : మండల పరిధిలోని పేరబోయిన గూడెం సీఎస్ఐ చర్చిలో ఆదివారం వయోవృద్ధుల వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి ఎస్.జోసఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. అనంతరం వయోవృద్ధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎం.భిక్షం, రాంమూర్తి, దొడ్డి కొమరయ్య, గండమల్ల లక్ష్మయ్య, కీర్తన, వర్షిణి, అక్షయ, కార్తీక్, అమూల్య, యశ్వంత్, ఉత్తేజ్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా సదస్సు



మాట్లాడుతున్న పుల్లూరి సింహాద్రి

దురాజ్‌పల్లి : జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించే పీడీఎస్‌యూ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకుడు పుల్లూరి సింహాద్రి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సులో విద్యార్థులకు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక అంశాలపై ప్రముఖ వక్తలు బోధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి భరత్, రహీం, సంపత్, పవన్, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీరాఘవ కల్యాణమండపం, సబ్ మార్కెట్‌యార్డు ఎదుట నిర్మించిన ప్రభుత్వ సలహాదారు రామరాజు విద్యాసాగర్‌రావు విగ్రహావిష్కరణకు రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి హాజరవుతుండటంతో ఆదివారం ఏర్పాట్లను జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ పరిశీలించారు. కార్యక్రమంలో బైరబోయిన రామలింగయ్య, కుంభం నాగరాజు, కొప్పుల సోమిరెడ్డి, కోటమర్తి మల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డ్రెయినేజీలు అస్తవ్యస్తం..

- గ్రామాల్లో పారిశుద్ధ్యం, డ్రెయినేజీల నిర్వహణలో నిర్లక్ష్యం
- దోమలు వ్యాప్తి చెంది ఇబ్బందులు పడుతున్న ప్రజలు



పిల్లలజెగ్గు తండాలో ఇళ్ల మధ్య నిలిచిన మురుగు



మంగళితండాలో..



పిల్లలజెగ్గు తండాలో చెత్తా చెదారంతో నిండిపోయిన కాలువ

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని పలు గ్రామాల్లో మురుగు కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. మురుగు కాలువల్లో పూడిక తీయకపోవడంతో కాలనీల్లో దుర్వాసన వెదజల్లుతుంది. కొన్ని గ్రామాల్లో డ్రెయినేజీలే లేక నీరంతా రోడ్లపైనే పారుతోంది. కాల్వల్లో పూడిక నిండి పిచ్చిమొక్కలు పెరిగాయి. దీనికి తోడు మురుగు గుంతల్లో దోమలు పెరిగి, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

పర్యవేక్షణ చేయాలి..

గ్రామాల్లో ఉన్నతాధికారులు పర్యవేక్షణ కరువైంది. గ్రామాల్లో అభివృద్ధి పనులు, మురుగు కాలువల పరిస్థితిని గమనించాలి. మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు పూడిక తీయించి శుభ్రం చేయించాలి. వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాల్వలు శుభ్రం చేయాలి

ఇళ్ల నుంచి వచ్చే మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దోమలు పెరిగి, ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. ఇళ్ల చుట్టూ మురుగు వ్యాప్తి చెందుతుంది. చాలా రోజుల నుంచి అధికారులు పాలకులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి మురుగు కాలువలు శుభ్రం చేయించాలి.

– ధరావతు నరేష్, మంగళితండా

పనులు చేయిస్తాం

మండలంలో పారిశుద్ధ్యం, డ్రెయినేజీల పనులు చేయిస్తాం. మండలంలో మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చెప్పాం. కాల్వల్లో మట్టి తీయించి, చెత్తా చెదారం తొలగిస్తాం. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తాం.

– టి.గోపి, ఎంపీఓ, చివ్వెంల

తిరుమలగిరిలో స్వచ్ఛతా హీ సేవా



తిరుమలగిరిలో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్

తిరుమలగిరి : మున్సిపల్ పరిధిలో పచ్చదనం, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ తెలిపారు. ఆదివారం తిరుమలగిరిలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 5, 6 వార్డుల్లో చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, అఖిల, లక్ష్మణ్, పరశురామ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చివ్వెంలలో గృహలక్ష్మి ఇంటి నిర్మాణ పనుల ప్రారంభంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డి

చివ్వెంల : ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వ్యక్తి గత కార్యదర్శి బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గృహలక్ష్మి లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సర్పంచ్ సుధాకర్ రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజినిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

స్త్రీశిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



భానుపురి : సఖి సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

భానుపురి : తెలంగాణ ప్రభుత్వం స్త్రీశిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ అన్నారు. పట్టణంలోని 48వ వార్డులో నూతనంగా నిర్మించిన సఖి సెంటర్‌ను ఆదివారం ఆమె ప్రారంభించారు. అనంతరం రూ.87.45 లక్షలతో నిర్మించనున్న బాలసదన్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, స్థానిక కౌన్సిలర్ వెలుగు వెంకన్న, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి

సూర్యాపేట : ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను తడి, పొడి, హానికరమైన చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 34వ వార్డులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, పారిశుద్ధ్య నిర్వహణలో సూర్యాపేటకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలతో కలిసి వార్డులోని పలు వీధుల్లో చెత్తను ఊడ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజుల రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, వార్డు అధికారి ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీరు శివప్రసాద్, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బూర సతీష్, టీఎంసీ శ్వేత, ఉమారాణి, ఆర్పీ రోజా, అశ్విని, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలభవన్‌కు శంకుస్థాపన

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలో బాల భవన్ కోసం రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన భవనానికి ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బాలకేంద్రాన్ని బాలభవన్‌గా అప్‌గ్రేడ్ చేసి నూతన భవనానికి నిధులు మంజూరు చేయించారన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, బాల కేంద్రం సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి, వీరునాయుడు, బుర్రి వెంకటేశ్వర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట టౌన్ : బాలభవన్‌కు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



సూర్యాపేట : 34వ వార్డులో స్వచ్ఛత పనుల్లో పాల్గొన్న చైర్‌పర్సన్, అధికారులు

పథకాల అమలులో అక్రమాలపై నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

నూతనకల్ : గృహలక్ష్మి, దళిత, బీసీ బంధు పథకాల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ బీజేపీ నాయకులు మండల కేంద్రంలో ఆదివారం మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు చల్లమళ్ల నర్సింహ మాట్లాడారు. సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించకుండా బీఆర్‌ఎస్ నాయకులు ముడుపులు చెల్లించిన వారికే వర్తింపజేశారని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అర్హులకు పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, కన్వీనర్ కాప రవికుమార్, మద్ది సంజీవరెడ్డి, బొల్క కుమార్, కొమ్ము పరమేష్, భూతం సాగర్, లింగాల గోపి, మాతంగి వెంకన్న, ఇరుగు నాగయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నాగారం : నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన చా గంటి నర్సమ్మ, మామిడిపల్లి గ్రామానికి చెందిన పేరాల సోమనర్సయ్యలు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ మృతుల భౌతికకాయాలను సందర్శించి, మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ.4,000 చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



భానుపురి : వినాయకుడి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, పావని



భానుపురి : రాజీవ్‌నగర్‌లో పూజలు చేస్తున్న వెంకటేష్, సంకినేని వరుణ్‌రావు, అరుణ్‌రావు



భానుపురి : అలంకార్ చౌరస్తాలో అన్నదానం చేస్తున్న సుధాకర్ పీవీసీ చైర్మన్ మీలా మహదేవ్



సూర్యాపేట : శ్రీరామ్ నగర్‌లో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

భానుపురి : గణేశ్ ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. విద్యానగర్‌లోని వాసవీ కాలని, గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్, రిలయన్స్ ట్రెండ్స్ వద్ద ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహాల వద్ద ఆదివారం పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, ప్రభుత్వ న్యాయవాది గుడిపూడి వెంకటేశ్వర రావు, లయన్స్ క్లబ్ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, గూడూరి నిర్మల సూర్య ప్రకాష్, రాచకొండ శ్రీనివాస్, పిశిక వీరయ్య, మధు, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం..

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని టీటీడీ బోర్డు మాజీ మెంబర్ మిట్టపల్లి వెంకటేష్, సంకినేని అరుణ్ రావు, వరుణ్ రావు అన్నారు. ఆదివారం రాజీవ్‌నగర్‌లోని వినాయక మండపాల వద్ద కౌన్సిలర్ కట్కూరి కార్తీక్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంధ్యాల సైదులు, గొబ్బిళ్ల కరుణాకర్, బొడ్డుపల్లి నరేష్, బాబీ, బుర్ర లక్ష్మణ్, సంతోష్, గణేష్, మీర్ అక్బర్, సందీప్, సలీం తదితరులు పాల్గొన్నారు.

అలంకార్ చౌరస్తాలో..

అలంకార్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహం వద్ద సుధాకర్ పీవీసీ చైర్మన్ మీలా మహదేవ్ పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తోట శ్యాం, ఏకాంబరం, రమేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం గణేశుడి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామ్ నగర్‌లో సాయి గణేశ్ ఉత్సవ సమితి 12వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పానుగోటి సతీష్ రావు, ఉపాధ్యక్షుడు తాటి శ్రీనివాస్, కోశాధికారి చల్లా శ్రీనివాస్, అన్నదాత బొమ్మగాని సైదులుగౌడ్, విగ్రహ దాత మాచర్ల అచ్చయ్య, టంగుటూరి వెంకటేశ్వరరావు, దొరసాల సుబ్బారెడ్డి, తరాల మధు, మన్నే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ యూత్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని 32వ వార్డు శ్రీరామ్‌నగర్ – బాలాజీ నగర్ చౌరస్తాలో ఇన్‌స్పైర్ యూత్ ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన మట్టి గణపతికి కౌన్సిలర్లు జహీర్, ఎలిమినేటి అభినయలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాత వర్సు వెంకన్న కళావతి, యశ్వంత్, మంజుల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మణికంఠ, వెంకటేష్, నరేష్, కృష్ణ, వీరయ్య, ఉదయ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని గణేశ్ మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, సంకెపల్లి నరోత్తమ్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కుంచమర్తిలో ఆదివారం గణేశ్ మండపాల వద్ద ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే అర్వపల్లిలో వివిధ మండపాల వద్ద జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. జాజిరెడ్డిగూడెం, కొమ్మాల, కోడూరు, లోయపల్లి, పర్సాయపల్లి తదితర గ్రామాల్లో గణశ్ మండపాల నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చివ్వెంల : వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమలో కొండ వెంకన్న, ఎల్కపల్లి సైదులు, ఎల్కపల్లి సుధాకర్, ఎల్కపల్లి వెంకన్న, జంపాల వెంకటేశ్వర్లు, జంపాల అంజయ్య, మల్లయ్య, శ్రీధర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : వర్ధమానుకోట గ్రామంలో యంగ్ టైగర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఆదివారం భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ టైగర్స్ యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మద్దిరాల : అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గూడ వెంకట్‌రెడ్డి, వడ్లాణం మధుసూదన్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగేందర్ రావు అన్నారు. ఆదివారం శారద నగర్‌లో శ్రీసాయి గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, కటకం వెంకటేశ్వర్లు, ఎల్లబోయిన భిక్షం, లతారెడ్డి, నాగరాజు, రాజు, యాదగిరి, వెంకన్న, జలేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం దూపహాడ్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద గడ్డిపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్, దాత మల్లేపల్లి కర్ణాకర్–శైలజ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ వీరయ్య, బచ్చు రామ్మూర్తి, ఎరుకల అరవింద్, సైదులు, మల్లేపల్లి వీరభద్రం, లక్ష్మీనారాయణ, రామయ్య, దాచేపల్లి నగేష్, బిట్టు భాస్కర్, లక్ష్మి, జయమ్మ, ధనలక్ష్మి, బుజ్జమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : కుంచమర్తిలో అన్నదానం చేస్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్



తిరుమలగిరిలో అన్నదానం..



చివ్వెంలలో వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



నాగారం : వర్ధమానుకోటలో వినాయకుడి వద్ద అన్నదానం చేస్తున్న భక్తులు



నూతనకల్‌లో అన్నదానం చేస్తున్న జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి



పెన్‌పహాడ్ : దూపహాడ్‌లో అన్నదానం చేస్తున్న సర్పంచ్ నాగేశ్వర్‌రావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్



తుంగతుర్తిలోని శారదనగర్‌లో అన్నదానం చేస్తున్న గుజ్జ యుగేందర్‌రావు



మద్దిరాలలో గణేశుడి మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఏ.రజాక్

మంత్రి హరీశ్‌రావు సభను జయప్రదం చేయాలి



తిరుమలగిరిలో మాట్లాడుతున్న రఘునందన్‌రెడ్డి

తిరుమలగిరి : తుంగతుర్తిలో ఈ నెల 29న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో తమ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 29న తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి శంకుస్థాపన పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పాలెపు చంద్రశేఖర్, దూపటి రవి, బత్తుల శ్రీను, నరోత్తమ్‌రెడ్డి, రాము గౌడ్, యాదవరెడ్డి, కొండయ్య, బాబు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఈ నెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొనే బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్‌రావు అన్నారు. ఆదివారం నియోజకర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు, దొంగరి శ్రీను, రమేష్, గోపగాని శ్రీను, వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుమల్‌రావు, జలకర్ర చంద్రమౌళి, రాంపాక నాగరాజు, విజయ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్వపల్లి : తుంగతుర్తిలో ఈ నెల 29న జరిగే భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. తుంగతుర్తిలో ఈ నెల 29న జరిగే మంత్రుల సభ విజయవంతానికై ఆదివారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మండల అధ్యక్షుడు పందిరి యుగంధర్, వల్లపు గంగయ్య, మార్కెట్ డైరెక్టర్ అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, పొట్టిపాక సైదులు, బైరబోయిన రామలింగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 29న మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, నాయకులు కేశగాని అంజయ్య, పొదిల రమేష్, ఎర్ర యాదగిరి, దోమల బాలమల్లు, చిల్లర చంద్రమౌళి, గుంటకండ్ల ముకుందారెడ్డి, కన్నెబోయిన మల్లేష్, ఈదుల కిరణ్‌కుమార్, కూరం వెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, చిప్పలపల్లి మల్లేష్, రాములు, యాదగిరి, వెంకన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చూడి లింగారెడ్డి, తాడూరి లింగయ్య, బద్దం ప్రశాంత్‌రెడ్డి, మట్టిపల్లి గంగయ్య, బత్తుల విజయ్‌కుమార్, కొంపెల్లి రాంరెడ్డి, లావుడ్యా సజ్జనాయక్, గుగులోతు శంకర్‌నాయక్, సోమిరెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

మోతె : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని సిరికొండ, కూడలి గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షురాలు రామసాని మంజులారెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. వారితో పాటు కూడలి గ్రామానికి చెందిన వార్డుమెంబర్ ఇసరం రాంబాబుతో పాటు బండ్ల మధు, కుశనపల్లి ఉపేందర్, 60కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, ఏలూరి వెంకటేశ్వరరావు, నవిల రామకోటయ్య, ఆరె లింగారెడ్డి, కొండపల్లి వెంకటరెడ్డి, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సిరికొండలో పల్లె దవాఖానా ప్రారంభం

మోతె : మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాను సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించనున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పాల్గొంటారని తెలిపారు.